Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL:2024/86143

Associate Editor : K L Krishnam Raju | Volume : 6 | issue: 138 | Tuesday : 06.05.2025 | Price : 3/- | Pages : 4

అసోషియేట్ ఎడిటర్ : కే ఎల్ కృష్ణం రాజు | సంపుటి : 6 | సంచిక :138 | మంగళవారం : 06.05.2025 | వెల : 3 | పేజీలు : 4

WANTED

స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

[illegible]

సంప్రదించండి సెల్ : 9440352036



## ఆ చావులకు మీరేం సమాధానం చెబుతారు?

మావోయిస్టులతో కేంద్రం చర్చలు జరిపే ప్రసక్తే లేదు

తుపాకీ చేతపట్టి అమాయకులను చంపుతుంటే చర్చలేంటి

'కాంగ్రెస్ రెండు నాల్కల ధోరణి ప్రదర్శిస్తోంది

మావోయిస్టులు దశాబ్దాలుగా అమాయకులను కాల్చి చంపిన సంగతి గుర్తు లేదా?

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది కులగణన కానేకాదు

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, తెలంగాణ ఎంపీ బండి సంజయ్

చిత్తూరు ఎక్స్‌ప్రెస్, పెద్దపల్లి

మావోయిస్టులతో కేంద్రం చర్చలు జరిపే ప్రసక్తే లేదనే విషయాన్ని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, తెలంగాణ ఎంపీ బండి సంజయ్ మరోసారి స్పష్టం చేశారు. ఈ మేరకు రామగుండంలో బండి సంజయ్ మాట్లాడుతూ.. తుపాకీ చేతపట్టి అమాయకులను చంపుతుంటే చర్చలేంటని సంజయ్ ప్రశ్నించారు. ఆ చావులకు మీరేం సమాధానం చెబుతారంటూ బండి సంజయ్ ఎదురు ప్రశ్నించారు. 'కాంగ్రెస్ రెండు నాల్కల ధోరణి ప్రదర్శిస్తోంది. మావోయిస్టులు దశాబ్దాలుగా - మిగతా3లో

## చౌకబారు విమర్శలను తిప్పికొట్టండి

### ఏ మంచి కార్యక్రమం చేపట్టినా వైసీపీ దుష్ప్రచారం: చంద్రబాబు

- ఈ నెలలోనే 'అన్నదాతా సుఖీభవ'
- జూన్ తొలి వారంలో 'తల్లికి వందనం'
- చదువుకునే పిల్లలకు రూ.15 వేలు
- సూపర్-6 హామీలు అమలుచేస్తున్నాం
- వీటన్నిటినీ ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- నామినేటెడ్ పదవుల్లో అధిక శాతం భర్తీ
- త్వరలోనే మిగతావీ పూర్తి చేస్తాం
- 18కల్లా సంస్థాగత నియామకాలు
- మహానాడు తర్వాత రాష్ట్ర కమిటీ
- ప్రధాని సభతో ప్రపంచం దృష్టిని
- ఆకర్షించిన అమరావతి: సీఎం
- పార్టీ నేతలతో టెలికాన్ఫరెన్స్



చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి


ప్రభుత్వం ఏ మంచి కార్యక్రమం చేపట్టినా వైసీపీ చౌకబారు విమర్శలు చేస్తోందని ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు ధ్వజమెత్తారు. దాని దుష్ప్రచారాన్ని పార్టీ శ్రేణులు తిప్పికొట్టాలని పిలుపిచ్చారు. 11 నెలల్లోనే స్పష్టమైన మార్పులు చూపించి ప్రజలకు నమ్మకాన్ని కలిగించామన్నారు. గుజరాత్‌లో సుస్థిర ప్రభుత్వం ఉండడంతో వేగంగా అభివృద్ధి చెందుతోందని, అదే మోడల్ ఆంధ్రలోనూ అమలవ్వాల్సిన అవసరం ఉందని తెలిపారు. - మిగతా3లో



## అప్పు ఇవ్వొద్దు

- పాక్‌పై భారత్ ఫైనాన్షియల్ స్ట్రైక్..
- ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాక్‌కు రుణాలు ఇవ్వొద్దని విజ్ఞప్తి
- కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బ్యాంక్ చీఫ్‌తో ప్రత్యేకంగా భేటీ
- ఆదేశానికి అప్పిస్తే.. ఆ సొమ్ము మొత్తం ఉగ్ర సంస్థల ఖాతాల్లోకే వెళ తోంది

## తెలంగాణలో పలు చోట్ల భూకంపం





- కొడిమ్యాలలో ఆరు సెకన్లపాటు.. పెద్దపల్లి నియోజకవర్గంలో మూడు సెకన్లపాటు భూమి కంపించింది.
- రిక్టర్ స్కేలుపై 3.8 తీవ్రతతో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో భూమి ప్రకంపనలు

చిత్తూరు ఎక్స్‌ప్రెస్, హైదరాబాద్

తెలంగాణలోని పలు ప్రాంతాల్లో భూమి కంపించింది. రిక్టర్ స్కేలుపై 3.8 తీవ్రతతో సోమవారం సాయంత్రం ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో భూమి ప్రకంపనలు చోటు చేసుకున్నాయి. కొడిమ్యాలలో ఆరు సెకన్లపాటు.. పెద్దపల్లి నియోజకవర్గంలో మూడు సెకన్లపాటు భూమి కంపించింది. అటు నిర్మల్ జిల్లాలోనూ భూప్రకంపనలు సృష్టించాయి. ఖానాపూర్, కడెం, జన్నారం, లక్సెట్టిపేటలో - మిగతా3లో



## భారత్‌కు అండగా ఉంటాం

- ప్రధాని నరేంద్ర మోదీతో ఫోన్‌లో మాట్లాడిన రష్యా అధ్యక్షుడు పుతిన్
- ఉగ్రవాదాన్ని అరికట్టడంలో భారత్ కు పూర్తిగా సహకరిస్తామని హామీ
- ఈ దారుణమైన దాడికి పాల్పడిన వారిని, వారి మద్దతుదారులను చట్టం ముందుకు తీసుకురావాలి

## తెలంగాణలో ఐదురోజులు వానలు

- ఈ జిల్లాల్లో వడగండ్లు, పిడుగులు పడుతాయని ఐఎండీ హెచ్చరిక..!
- రాబోయే మూడురోజులు గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే మూడు నుంచి నాలుగు డిగ్రీలు తక్కువగా నమోదయ్యే అవకాశం
- ఉరుములు, మెరుపులు, గంటకు 40-50 కిలోమీటర్ల వేగంతో అక్కడక్కడ వానలు



చిత్తూరు ఎక్స్‌ప్రెస్, హైదరాబాద్

తెలంగాణలో ఐదురోజులు తేలికపాటి నుంచి మోస్తరు వానలు పడే సూచనలున్నాయని వాతావరణశాఖ హెచ్చరించింది. రాబోయే మూడు రోజులు గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే మూడు నుంచి నాలుగు డిగ్రీలు తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని చెప్పింది. సోమవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్ - మిగతా3లో



## ప్రతీకారం తీర్చుకోవడానికి ప్లాన్ రెడీ

- ఉగ్రవాదులపై చర్యలు తీసుకునేందుకు త్రివిధ దళాలకు ఈ భేటీలో పూర్తి స్వేచ్ఛను ఇచ్చారు
- లక్ష్యాలు, దాడి సమయం అవి నిర్ణయిస్తాయి
- ప్రభుత్వ ఈ నిర్ణయం తర్వాత, పాకిస్తాన్‌లో భయం మొదలైంది
- పాకిస్తాన్ సైన్యం ఎల్ఓసిపై కాల్పుల విరమణను నిరంతరం ఉల్లంఘిస్తోంది.
- ప్రధాని మోదీతో రక్షణ కార్యదర్శి కీలక భేటీ

## అమరావతే అవకాశాల రాజధానిగా నిలుస్తుంది

- ఆ రెండు దేశాలు సహకార స్ఫూర్తితో సమస్యలను పరిష్కరించుకోవాలి
- భారతదేశం, శ్రీలంక ప్రభుత్వాలు పరస్పర సహకార స్ఫూర్తితో ఈ సమస్యలను పరిష్కరించడానికి నిర్మాణాత్మక చర్చలు చేయడం అత్యవసరం
- ఇరువైపులా మత్స్యకారుల భద్రత, గౌరవాన్ని నిలబెట్టడానికి నిరంతర ప్రయత్నాలు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నా
- "కాగా రాజధాని అమరావతి ప్రపంచస్థాయి, సర్వశ్రేష్ఠ రాజధానిగా నిలుస్తుంది



చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి

ఇటీవల బంగాళాఖాతంలో జరిగిన ఐదు వేర్వేరు సంఘటనలలో తమిళనాడు కు చెందిన 24 మంది భారతీయ మత్స్యకారులకు సంబంధించిన సంఘటనలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని జనసేన అధినేత ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా ట్విట్టర్ వేదికగా పోస్టు చేశారు. "నాగపట్నం జిల్లాకు చెందిన ఈ మత్స్యకారులు సముద్రంలో జరిగిన ఘర్షణల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారని, గాయపడ్డారని తెలుసుకోవడం బాధాకరం, భారతదేశం.. శ్రీలంక మధ్య దీర్ఘకాలంగా కొనసాగుతున్న స్నేహపూర్వక సంబంధాల దృష్ట్యా, పునరావృతమయ్యే ఈ సంఘటనలను గమనించి, ఈ పునరావృత పరిస్థితులను స్నేహపూర్వకంగా పరిష్కరించాలని విదేశాంగ మంత్రిత్వ శాఖను కోరుతున్నాను" అని పోస్టు చేశారు. - మిగతా3లో

## ఉద్రిక్తతలు కొనసాగితే పాకిస్థాన్‌కే నష్టం

- మూడీస్ సర్వేలో వెల్లడి
- ఉద్రిక్తతలవల్ల భారత్‌తో పోల్చుకంటే పాకిస్థానే తీవ్రంగా నష్టపోతుంది.
- ఉద్రిక్తల కారణంగా పాకిస్థాన్ వృద్ధిరేటు మందగించడం, నిధుల సేకరణకు పాక్ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాల్లో ఇబ్బందులు
- పాకిస్థాన్‌కు బాహ్య అప్పుల లభ్యత పరిమితమైపోవడంతోపాటు ఆ దేశ విదేశీ మారకద్రవ్య నిల్వలు కరిగిపోతాయి



## హంద్రీనీవా కాలువ పనులను పరిశీలించిన
# జిల్లా పరిషత్ చైర్మన్.



**వీకోట, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, మే05:**
చిత్తూరు జిల్లా పలమనేరు నియోజకవర్గం వీకోట మండలం. వీకోట మండలం మీదుగా వెళుతున్నటువంటి హంద్రీనీవా కాలువ పనులను ఇటీవల ప్రభుత్వం చొరవ తీసుకొని మరమ్మత్తు పనులను వేగవంతం చేసిన విషయం విధితమే. హంద్రీనీవా కాలువ పనులు జరుగుతున్న నేపథ్యంలో చిత్తూరు జిల్లా పరిషత్ చైర్మన్ జి. శ్రీనివాసులు సందర్శించి కాంట్రాక్టర్ మేనేజర్లతో కాలువ నాణ్యతను పరిశీలించి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం చేపట్టిన ఈ పనులను వేగంగా పూర్తి చేసి చెరువులకు, రైతులకు ఈ సీజన్లో నీరు అందే విధంగా మీరు సహకరించాలని చిత్తూరు జిల్లా చైర్మన్ జి. శ్రీనివాసులు కోరినారు.

# మంత్రి లోకేష్ పర్యటనకు ఏర్పాట్లును
## పర్యవేక్షిస్తున్న సత్యవేడు చంద్రుడు



**సత్యవేడు, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, మే 05:**
ఈనెల 7న తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ సత్యవేడు నియోజకవర్గ పర్యటన ఖరారైన నేపథ్యంలో సత్యవేడు సంత మైదానంలో భారీ బహిరంగ సభకు ఏర్పాట్లు చకచకా సాగుతున్నాయి. సత్యవేడు చంద్రుడు- నియోజకవర్గ పరిశీలకులు చంద్రశేఖర్ నాయుడు దగ్గరుండి, నాయకులు, కార్యకర్తలతో కలిసి ఏర్పాట్లును ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తున్నారు. నియోజకవర్గ నలుమూలల నుండి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలి వచ్చే అవకాశం ఉన్నందున, ఇబ్బందులు తలెత్తకుండాముందస్తు ఏర్పాట్లును చేస్తున్నట్లు సత్యవేడు చంద్రుడు పేర్కొన్నారు.ప్రధానంగా మంత్రి లోకేష్, నాయకులతో, కార్యకర్తలతో బేటి అయిన తర్వాత నియోజకవర్గ సమస్యలపై- పరిష్కార మార్గాలపై సుధీర్ఘ చర్చలు జరుగనున్నట్లు ఆయన తెలిపారు.

## ఘనంగా అమ్మవారి కల్యాణోత్సవ వేడుకలు

**వెదురు కుప్పం, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, మే05:**



వెదురుకుప్పం మండలంనల్లవెంగనపల్లిలో మహోత్సవంలో భాగంగా సోమవారం సాయంత్రం అమ్మవారి కళ్యాణానికి అమ్మవారి విగ్రహాన్ని సిద్ధం చేసి ఆలయం వద్దకు తీసుకెళుతున్న పాతగుంట గ్రామానికి చెందిన కీర్తిశేషులు చొక్కా లింగారెడ్డి కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జెగిని విజయ మునికృష్ణారెడ్డి, డీలర్ మస్తాన్ రెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా రాము అన్న జన్మదిన వేడుకలు



**వీకోట,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే05:**
వీకోట మండలం, వీకోట మాజీ ఎంపీపీ, మాజీ జెడ్పిటిసి మరియు పలమనేరు మాజీ కమిటీ చైర్మన్, వీకోట మండల సీనియర్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, రామచంద్ర నాయుడు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఈరోజు వీకోట ఎన్టిఆర్ సర్కిల్ నందు మండలంలోని తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు అత్యధికంగా పాల్గొని (రాము అన్న మండల అభివృద్ధి కార్యక్రమాలపై అమ రావతిలో సీఎం క్యాంప్ కార్యాలయంలో ఉన్నప్పటికీ)రామన్న జన్మదినోత్సవ వేడుకలను, కేక్ కట్ చేసి అంగరంగ వైభవంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా ప్రజలకు అన్నదానం నిర్వహించి అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో బాలింతలకు ఫాలో బ్రెడ్డు పండు పంచి పెట్టినారు. ఈ సందర్భంగా మండలంలోని తెలుగుదేశం పార్టీ, బిజెపి పార్టీ, జనసేన పార్టీ అభిమానులు కూడా పెద్దఎత్తున పాల్గొన్నారు. కొసమెరుపు ఏమిటంటే మండలంలోని అన్ని పార్టీలవారు కూడా రాము అన్నకి ప్రత్యక్షంగానూ, పరిరక్షణ గాను చరవాణిల ద్వారాను జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినారు.

## శేష వాహనంపై ఊరేగిన శివపార్వతులు

**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే05:**



మండల కేంద్రమైన చౌడేపల్లిలో గల శ్రీఅభీష్టత మృత్యుంజయశ్వరస్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా, సోమవారం శివపార్వతులు శేషతల్పంపై ఊరేగారు బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ఆలయ ప్రధాన అర్చకులు రాజశేఖర్ దీక్షితులు కుమార స్వామి మహేష్‌ల ఆధ్వర్యంలో స్వామి వారికి ఉదయాన్నే ప్రత్యేక అభిషేకము వివిధ రకాల పుష్పాలతో అలంకరించారు. సాయంత్రం శివపార్వతుల విగ్రహాలను శేష వాహనంపై నుంచి పట్టణంలో ఊరేగించారు. ఆర్యవైశ్య మహిళలు దీపారాధన గావించారు. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ఆలయాన్ని విద్యుత్ దీపాలంకరణతో అలంకరించారు. శేషవాహనానికి ఆర్యవైశ్య సంఘం వారు ఉభయదారులుగా వ్యవహరించారు.

# రికార్డులను పక్కాగా నిర్వహించండి...

### రాష్ట్ర ఆరోగ్య, వైద్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ మరియు జోనల్ ఇంచార్జ్ ఆఫీసర్ ఎం.టి.కృష్ణ బాబు







**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్,మే 05:**
**విలేజ్ హెల్త్ క్లీనిక్‌లకు వచ్చే పేషెంట్లకు సంబంధించిన ఆరోగ్య వివరాలతో కూడిన రికార్డులను పక్కాగా నిర్వహించాలని రాష్ట్ర ఆరోగ్య, వైద్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ మరియు జోనల్ ఇంచార్జ్ ఆఫీసర్ ఎం.టి.కృష్ణ బాబు వైద్య ఆరోగ్య సిబ్బందిని ఆదేశించారు.**
సోమవారం రాష్ట్ర ఆరోగ్య, వైద్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ మరియు జోనల్ ఇంచార్జ్ ఆఫీసర్ ఎం.టి. కృష్ణబాబు చిత్తూరు జిల్లా ఒకరోజు పర్యటనలో భాగంగా కుప్పం నియోజక వర్గం గుడిపల్లి మండలం కనమలపల్లి విలేజ్ హెల్త్ క్లినిక్‌ను కమిషనర్ ఆఫ్ ఫ్యామిలీ వెల్ఫేర్ వీర పాండ్యన్, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, కడ పిడి వికాస్ మర్మత్‌తో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విలేజ్ హెల్త్ క్లినిక్ వచ్చే పేషెంట్లకు అందిస్తున్న వైద్య సేవలు, ఎన్‌సిడి సర్వే, అందు బాటులో ఉన్న మందుల వివరాలు, పేషెంట్లు వివరాలతో కూడిన రికార్డులను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆరోగ్య, వైద్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ మరియు జోనల్ ఇంచార్జ్ ఆఫీసర్ మాట్లాడుతూ... విలేజ్ హెల్త్ క్లీనిక్ వచ్చే పేషెంట్లకు పరీక్షలు నిర్వహించిన అనంతరం వారి ఆరోగ్య స్థితిగతులకు సంబంధించిన వివరాలతో కూడిన రికార్డులను పక్కాగా నిర్వహించాలని లేని పక్షంలో చర్యలు తప్పవనన్నారు. పాపులేషన్ వారీగా విలేజ్ హెల్త్ క్లీనిక్‌లో ఏఎన్ఎం, ఎంఎల్‌హెచ్‌పిలకు విధులు కేటాయించి అందుకు తగిన మ్యాపింగ్ పగడ్బందీగా చేయాలన్నారు. విలేజ్ హెల్త్ క్లీనిక్‌లో విధులు నిర్వర్తించే ఆరోగ్య సిబ్బంది సమర్థ వంతంగా బాధ్యతాయుతంగా అంకితభావతో విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. విలేజ్ హెల్త్ క్లినిక్‌లకు సరఫరా చేయబడ్డ పరికరాల సర్వీసులకు సంబంధించి ఏపీఎంఐడిసి అధికారులతో సమన్వయం చేసుకొని మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. విలేజ్ హెల్త్ క్లినిక్‌కి వచ్చే పేషంట్ల ఆరోగ్య స్థితి గతుల వివరాలను స్పెషలిస్ట్ డాక్టర్ల పంపి వారి సూచనల మేరకు మందులను అందించడం జరుగుతుందని, విలేజ్ హెల్త్ క్లీనిక్‌లో మందులు లేనియెడల పీహెచ్‌సి, ఏరియా ఆసుపత్రి నుండి తీసుకొని వచ్చి పేషంట్లుకు ఇవ్వడం జరుగుతున్నదని, ఈ విలేజ్ హెల్త్ క్లినిక్ పరిధిలో ఉన్న 2082 మందిలో 66 మందికి బిపి కలదని రాష్ట్ర ఆరోగ్య, వైద్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీకి ఏఎన్ఎం వివరించారు. ఈ పర్యటనలో అసిస్టెంట్ కలెక్టర్ నరేంద్ర పడాల్, ఏపీఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం, డిఎంహెచ్ఓ డాక్టర్ సుధారాణి, డిసిహెచ్ఎస్ పద్మాంజలి, సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# కీలపట్ల కోనేటిరాయ స్వామి వారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**గంగవరం, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, మే 05:**
పలమనేరు నియోజకవర్గం గంగవరం మండలం తిరుమల తిరుపతి దేవస్థానం అనుబంధాలయమైన కోనేటి రాయ స్వామి వారి ఆలయంలో స్వామివారి ఆలయంలో సోమవారం సాయంత్రం అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీదేవి భూదేవి సమేత వైకుంఠనాధుడిగా కొలువుతిరి ఉయాలలో ఊరేగారు ఈ సందర్భంగా అన్నమాచార్య వారి ఆధ్వర్యంలో కీర్తనలు, నాదస్వర కీర్తనల తో ఆలపించారు. ఈ కార్యక్రమంలో సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ధ్వజారోహణం కీలపట్ల కోనేటిరాయ స్వామి వారి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం 12, 20 నిమిషాలకు ధ్వజారహణం నిర్వహించారు. ఈ సందర్భంగా యాగశాల పూజలు నిర్వహించి ధ్వజపటాన్ని, చక్రతాల్వారిని, శ్రీదేవి భూదేవి సమేత కోనేటిరాయ స్వామి వారిని తిరిచి వాహనంపై కొలువు తీర్చి కీలపట్ల గ్రామంలో



గ్రామోత్సవంనిర్వహించారు ధ్వజారోహణం నిర్వహించే సకల దేవతలకు ఆహ్వానం పలికారు ఖాద్రి నరసింహచార్యులు ఆధ్వర్యంలో వైఖానస ఆగమన శాస్త్ర ప్రకారం ధ్వజా రోహణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ



ఈవో వరలక్ష్మి, సూపర్డెంట్ రాజకుమార్, టెంపుల్ ఇన్స్పెక్టర్ గజేంద్ర పాల్గొన్నారు. రాత్రికి పెద్ద శేష వాహనంలో వైకుంత నాథుడు అలంకార ములో శ్రీదేవి భూదేవి సమేతంగా కొలువు తేరి భక్తులకు దర్శనం ఇస్తారు.

## హెల్పింగ్ హాండ్స్ సంస్థ ఆధ్వర్యంలో
# 160వ నెల సేవా కార్యక్రమాలు



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, మే 05:**
శ్రీకాళహస్తి హెల్పింగ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినెల నిర్వహించే సేవా కార్యక్రమాలను నేడు 160 నెల సేవా కార్యక్రమాలను సంస్థ అధినేత మునిర్ భాష ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి, వారి సతీమణి బొజ్జల రిషితా రెడ్డి, వారి తల్లి బొజ్జల బృందమ్మ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. పేదలకు ప్రత్యేక ప్రతిభావంతులకు, నిత్యవసర సరుకులు, చీరలు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ హెల్పింగ్ హాండ్స్ చేస్తున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు, హెల్పింగ్ హాండ్స్ సంస్థ అధినేత మునీర్ భాష సేవలు మరింత అభివృద్ధి పరిచయల సంస్థ అభివృద్ధికి తాను నియోజకవర్గంలోని పరిశ్రమలతో మాట్లాడి సిఎస్ఆర్ ఫండ్ ద్వారా ఈ సంస్థ అభివృద్ధి చెందే విధంగా కృషి చేస్తానని తెలియజేశారు, ఇక ఈ సంస్థకు తనవంతుగా ఉడతా భక్తిగా లక్ష రూపాయలు విరాళాన్ని అందజేస్తున్నామని తెలియజేశారు. రాష్ట్రంలో పేదవారిని ఆదుకోవడానికి తమ ప్రభుత్వం సైతం ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు రాష్ట్రం అప్పుల్లో ఉన్నప్పటికీ పెన్షన్ దారులకు ఒకటో తారీకు పెన్షన్ అందజేస్తుందని గుర్తుచేశారు. పేదలకు సాయం చేయడానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ఆయన కోరారు. దేశంలో ఎక్కడ లేని విధంగా 4000 రూపాయలు పెన్షన్ ఇస్తున్న ఘనత చంద్రబాబు నాయుడుకి దక్కుతుందన్నారు. త నియోజకవర్గంలోని ధనికులు హెల్పింగ్ హాండ్ సంస్థ మునీర్ భాషను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు తమ వంతు సేవగా సేవా కార్యక్రమం నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు విజయ్ కుమార్ నాయుడు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చెంచయ్య నాయుడు, ఉమేష్, నెమల్ల సుబ్రహ్మణ్యం, గరికపాటి రమేష్ ,బాబా ఫరీద్,తదితరులు పాల్గొన్నారు.

Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం
చిత్తూరు ఎక్స్‌ప్రెస్
APTEL/2024/86143 జాతీయ తెలుగు దినపత్రిక


## మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి
# 14 రోజుల రిమాండ్ విధించిన కుప్పం మెజిస్ట్రేట్




**శాంతిపురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే05:**
కుప్పం నియోజకవర్గం శాంతిపురం మండలం గుంజార్లపల్లి గ్రామానికి చెందిన బి.ఎం.మురళీమోహన్ (31సంవత్సరాలు) అను వ్యక్తి సోమవారం ఉదయం 10:30 కు రాళ్ళబూదు గురు గ్రామం వద్ద కుప్పం కేజీఎఫ్ రోడ్డులో మద్యం సేవించి వాహనం నడుపుతూ పోలీసులకు పట్టుపడ్డాడు. రాళ్ళబూదుగురు పోలీస్ స్టేషన్ ఎస్ఐ నరేష్, హెడ్ కానిస్టేబుల్ 1176, కాని స్టేబుల్ 4602 వాహనాల తనిఖీలో అతన్ని పట్టుకున్నారు. అనంతరం అతన్ని రాళ్ళబుదుగురు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మద్యం సేవించినట్టు వైద్యులు ధ్రువీకరించారు. తర్వాత ఈ కేసులో అతడిని కుప్పంలో స్పెషల్ జ్యూడిషల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ వరున్ తేజ ముందు హాజరు పరచగా అతడికి 2000 రూపాయలు జరిమానా లేదా 14 రోజుల రిమాండ్ విధించారు. జరిమానా చెల్లించక పోవడంతో ముద్దాయికి 14 రోజులపాటు రిమాండ్ కు పంపించారు. ఈ సందర్భంగా రాళ్లబూదుగురు ఎస్.ఐ నరేష్ మాట్లాడుతూ మద్యంసేవించి ఎవరైనా వాహనాలు నడిపితే చట్టపరంగా కఠినంగా శిక్షిస్తామని తెలిపారు.

## శ్రీ ప్రసన్న తిరుపతి గంగమాంబ దేవస్థానంనకు"
# భూదానం"కొరకు విరాళం అందించిన
## జి.వి. రవికుమార్ పీపుల్ పవర్ ఎడిటర్

**కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మే 05:**



"భూదానం" కుప్పం శ్రీ ప్రసన్న తిరుపతి గంగమాంబ దేవస్థానంనకు పొంగళ్ళు పెట్టుటకు దారి కొరకు ఒక బిల్డింగును కొనుగోలు చేసి 60,00000 లక్షల రూపాయలకు కొనుగోలు చేయడం జరిగినది, చైర్మన్ బి.ఎం.కే.రవిచంద్ర బాబు తెలిపారు. ఇందుకు పేదవారికి కూడా భూదానం చేసే అవకాశం కలిగించాలని చదరపు అడుగు 7500 ప్రకారం ధర నిష్కరణ చేయడమై, ప్రజలు వర్షం వ్యక్తం చేశారు సోమవారం జి.వి. రవికుమార్ పీపుల్ పవర్ ఎడిటర్ గంగమ్మ దేవస్థానంకు 7500 రూపాయలు. బూదానం కోసం చెల్లించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ రవి చంద్రబాబు, మరియు ఆలయ మెంబర్లు, మరియు, మని యాదవ్, ప్రకాష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

చిత్తూరు ఎక్స్‌ప్రెస్
జాతీయ తెలుగు దినపత్రిక
APTEL/2024/86143



# రాష్ట్రాల అభివృద్ధితోనే దేశం అభివృద్ధి

-మొదటిపేజీ తరువాయి

13 డాక్టరేట్లు ఉన్నాయని నితిన్ గడ్కరీ చెప్పారు. ఇక్కడి ప్రజల సమ్యలు అర్థం చేసుకునే రోజు వచ్చిందని అన్నారు. పీఎం సడక్ యోజన కింద దేశవ్యాప్తంగా రోడ్లు నిర్మిస్తోందని, రోడ్లు బాగున్న దేశాన్నే అభివృద్ధి చెందిన దేశంగా భావిస్తారని అన్నారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ-మహారాష్ట్ర మధ్య రోడ్డు కనెక్టివిటీ మరింత పెరగనుందని, భద్రాద్రి, బాసర, మేడారం ఆధ్యాత్మిక క్షేత్రాలు హైవేతో అనుసంధానం చేస్తామని చెప్పారు. సూర్యాపేట నుంచి దేవరపల్లి వరకు గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మిస్తామన్నారు. నాగపూర్ నుంచి విజయవాడ కారిడార్ నిర్మాణాన్ని చేపట్టినట్లు తెలిపారు. జగిత్యాల-కరీంనగర్ హైవే విస్తరణ వేగవంతం చేస్తామని, వ్యవసాయం, ఉపాధి, రవాణా, మౌలిక వసతులే దేశాభివృద్ధి అని అన్నారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్య తగ్గించేందుకు చర్యలు తీసుకుంటామని నితిన్ గడ్కరీ స్పష్టం చేశారు.

నితిన్ గడ్కరీ మాట్లాడు తూ. పండిట్ దీన్ దయాళ్ గారి సామాజిక చింతన మాకు ఆదర్శం.. మీ జిల్లాకు రావడం చాలా ఆనందంగా ఉంది నాకు మీ సమస్యలు వినే అవకాశం కలిగింది.. గడ్చిరోలి జిల్లాలో ఒకప్పటి పరిస్థితి వేరు కానీ ఇపుడు పరిస్థి తులు మారుతున్నాయి.. పేదవారికి కూడు, గూడు, గుడ్డ అవసరం మేము దానికోసం పని చేస్తాం.. ప్రతి యువకుడు ఉపాధి పొందాలి.. డబ్బులు డిపాజిట్ చేసినట్టు నీరు కూడా డిపాజిట్ చేయవచ్చు..

వాటర్ స్టోరేజ్ సామర్థ్యం పెంచడానికి డ్యాంలలో పూడిక తీశాం.. నేషనల్ హైవే అథారిటీ తరపున రూపాయి కూడా రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఆశించ కుండా బావుల్లో, చెరువుల్లో పూడిక తీయడానికి మేము సిద్ధంగా ఉన్నాం..

దీని వల్ల రైతులకు లాభం చేకూరుతుంది. నీటి కోసం రైతుల ఆత్మహత్యలు ఆగుతాయి.. నేను ముంబాయిలో మంత్రిగా



ఉన్న కాలంలో వాజ్ పెయి గారి ఆదేశంతో గ్రామాలకు కనెక్టివిటీ చేసే కార్యక్రమం నా వయస్సు 33 ఏళ్ళు ఉన్నప్పుడు చేపట్టాను.. ఇదే ఇప్పటి ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన.. తెలంగాణలో రహదారులు బాగు చేసి, ప్రజలకు సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇస్తున్నాం..

నేను మంత్రిగా బాధ్యతలు తీసుకున్న కొత్తలో 2,511 కిలో మీటర్ ఉండగా ఇపుడు దాదాపు 5000 కిలోమీటర్లు పెంచాం.. తెలంగాణలో ఇంకా 2లక్షల కోట్ల రూపాయల పనులు చేపడతాం.. ఇది ట్రైలర్ మాత్రమే పిక్చర్ ఇంకా మిగిలి ఉంది. తెలంగాణ ఆదివాసీ జిల్లాలైన ములుగు , అదిలాబాద్ జిల్లాలకు కూడా వెళ్లేందుకు జాతీయ రహదారుల కనెక్టివిటీ కలుపుతాం.. రాష్ట్ర అభివృ ద్ధికి నీరు, ట్రాన్స్పోర్ట్, విద్యు త్, చాలా అవసరం అవి ఉంటే రాష్ట్రాలు అభివృద్ధి చెందుతాయి.. 17 వేల కోట్ల ఖర్చుతో లక్ష కోట్లతో గ్రీన్ ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణం చేస్తున్నాం.. 4500 కోట్లతో తెలంగాణలో గ్రీన్ వే పనులు ప్రారంభమ య్యాయి.. ఆసియాలో అన్నిటికంటే పెద్ద టన్నెల్ నిర్మాణం చేపడుతున్నాం.. దానికి సంబంధించి పనులు కొంత మేర పూర్తయ్యాయి.. సూరత్ నుంచి నాసిక్, అహ్మద్ నగర్, షోల పూర్ కర్నూలు, హైదరాబాద్ కన్యాకుమారి, కొచ్చి, త్రివేంద్రం బెంగళూర్ లను కలిపేలా గ్రీన్ వే నిర్మాణం చేపడుతున్నాం.. భిన్నత్వంలో ఏకత్వమే మన ప్రత్యేకత, అలాంటి సంస్కృతులను ఈ గ్రీన్ జాతీయ రహదారులు కలుపుతాయి.. 491 కోట్ల రూపాయలతో అదిలాబాద్ నుంచి బేల పనులు మంజూరు చేశాం.. ఆర్మూర్ జగిత్యాల మంచిర్యాల 5వేల కోట్లతో, 132 కిలోమీటర్ల దూరం జాతీయ రహదారి మంజూరు చేస్తున్నాం.. జగిత్యాల నుంచి కరీంనగర్ జాతీయ రహదారి రాబో యే 3నెలల్లో ప్రారంభం అవుతుంది.. నాగ్ పూర్ నుంచి హైదరబాద్ వరకు 471 కిలోమీటర్ల ఆరు లైన్ల జాతీయ రహదారి నిర్మాణం చేపడుతున్నా మని కేంద్రమంత్రి అన్నారు.

**గత పదేళ్లలో తెలంగాణలో హైవేల విస్తీర్ణం...**

ఎన్నికల సమయంలోనే రాజకీయాలు ఉంటాయని... అభివృద్ధి విషయంలో కాదని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. రాష్ట్రాల అభివృద్ధితోనే దేశం అభివృద్ధి చెందుతుందని ప్రధాని మోదీ నమ్ముతారని అన్నారు. గత పదేళ్లలో తెలంగాణలో హైవేల విస్తీర్ణం 5,100 కి.మీ.కు చేరుకుందని ఆయన అన్నారు. తెలంగాణలో హైవేల నిర్మాణ పనులకు... కేంద్రం రూ. 1.25 లక్షల కోట్లు కేటాయించిందని తెలిపారు.

**రోడ్డు ప్రమాదాలు తగ్గాయి..కిషన్ రెడ్డి**

కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు కనెక్టివిటీనే లక్ష్యమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో రూ. 3,694.4 కోట్ల విలువైన పనులకు శంకుస్థాపనలు జరిగాయని, హైవేల విస్తరణ వల్ల రోడ్డు ప్రమదాలు తగ్గాయని.. సమయం తగ్గిందని అన్నారు. రోడ్డు, రైల్వే, విమాన కనెక్టివిటీ పెంచేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. హైవేల విస్తీర్ణం 5 వేల కిలోమీటర్లు దాటిందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.


# చౌకబారు విమర్శలను తిప్పికొట్టండి

-మొదటిపేజీ తరువాయి

. ఆదివారం ఆయన టీడీపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, నాయకులు, కార్యకర్తలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెలలోనే అన్నదాతా సుఖీభవ పథకాన్ని ప్రారంభిస్తున్నామని.. పాఠశాలలు తెరవడానికి ముందే జూన్ మొదటి వారంలో తల్లికి వందనం కింద.. చదువుకునే పిల్లలకు రూ.15 వేలు అందిస్తామని స్పష్టం చేశారు. సూపర్-6 హామీలు అమలు చేయడంతోపాటు ఆర్థిక, ఆర్థికేతర అంశాలను పరిష్కరిస్తున్నామన్నారు. 'కార్పొరేషన్ ఛైర్మన్లు, డైరెక్టర్లు, కో-ఆపరేటివ్, ఏఎంసీ చైర్మన్ల నామినేటెడ్ పదవుల్లో అధిక శాతం భర్తీ చేశాం. మిగిలినవి కూడా త్వరలోనే పూర్తి చేస్తాం. సామాజిక న్యాయం పాటించి పదవులకు ఎంపిక చేస్తున్నాం. పార్టీ సంస్థాగత ఎన్నికలు కూడా నిర్వహించుకుంటున్నాం. రాష్ట్ర కమిటీలు మినహా అన్నిటి నియామకాలు ఈ నెల 18 నాటికి పూర్తవ్వాలి. ఈసారి మహానాడు కడపలో 27, 28, 29 తేదీల్లో నిర్వహించుకుంటున్నాం. ఆ తర్వాత రాష్ట్ర కమిటీని పూర్తి చేస్తాం. దేశంలో ఎక్కడా లేని విధంగా పార్టీ సభ్యత్వాలు నమోదయ్యాయి. సభ్యత్వం తీసుకున్న వారికి కార్డులు కూడా వీలైనంత త్వరగా పంపిణీ చేయాలి. ప్రభుత్వా నికి ఇచ్చినంత ప్రాధాన్యం పార్టీకి కూడా ఇస్తున్నా' అని తెలిపారు.

**అమరావతి సభ భేష్..**

అమరావతి పనుల పునఃప్రారంభ కార్యక్రమం చాలా బాగా జరిగిందన్న చంద్రబాబు.. సభ విజయవంతానికి కృషి చేసిన కార్యకర్తలు, నాయకులందరినీ అభినందించారు. 'ప్రధాని మోదీ రాష్ట్రానికి గతంలో చాలాసార్లు వచ్చినప్పటికీ ఈసారి వాటన్నింటినీ మరిపించేలా ఈ సభ జరిగింది. రాజధాని పనుల పునఃప్రారంభ కార్యక్రమంతో దేశం, ప్రపంచం దృష్టి అమరావతిపైకి మళ్లింది. అమరావతి ఆవశ్యకతను తెలియజేసేందుకు, పూర్వవైభవం తీసుకొచ్చేందుకు ప్రధాని చేతుల మీదుగా పునఃప్రారంభించాం. వికసిత్ భారత్-2047కు అమరావతి బలమైన పునాదిగా మారుతుందని ప్రధాని చేసిన వ్యాఖ్యలు.. ప్రజారాజధాని నిర్మాణం ఇబ్బందుల్లేకుండా ముందుకెళ్తుందనడానికి సంకేతం. రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తామని ప్రధాని మోదీ, నేను, పవన్ కల్యాణ్ ఎన్నికల సమయంలో





చెప్పాం. చెప్పినట్లుగానే గతితప్పిన రాష్ట్రాన్ని గాడినపెట్టాం. పోలవరానికి నిధులు రాబట్టి 2027 నాటికి పూర్తిచేసే లక్ష్యంతో పనిచేస్తున్నాం. మూతబడే స్థితిలో ఉన్న విశాఖ స్టీల్ ప్లాంట్‌కు ఊపిరిపోసి.. కేంద్రం రూ.11,400 కోట్లు కేటాయించేలా చేశాం. ఉత్తరాంధ్రవాసుల కల రైల్వేజోన్ సాధించాం. రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు తీసుకొస్తున్నాం. బీపీసీఎల్, ఆర్సెలార్ మిట్టల్, సీమలో గ్రీన్ ఎనర్జీ ప్లాంట్స్, ఓర్వకల్లు, కొప్పర్తి ఇండస్ట్రియల్ పార్కులను ఏర్పాటు చేసుకుంటున్నాం. లేపాక్షి-కొప్పర్తి కారిడార్ తీసుకొస్తాం. ఇటీవల 11 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులు ప్రారంభించాం. త్వరలో అన్ని నియోజకవర్గాల్లోనూ ఏర్పాటు చేస్తాం. ప్రతి నెలా 1వ తేదీనే పేదలకు పింఛన్లు ఇస్తున్నాం. 16,347 ఉపాధ్యాయ పోస్టులకు డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేశాం. దీపం-2 కింద కోటి మందికి ఏటా 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. మత్స్యకారుల సేవలో పథకంలో భాగంగా కుటుంబానికి రూ.20 వేలు ఇచ్చాం' అని వివరించారు.

**క్రియేటర్ ల్యాండ్‌పై సీఎం హర్షం**

క్రియేటివ్ ల్యాండ్ ఏసియాతో రాష్ట్రప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకోవడంపై ముఖ్యమంత్రి హర్షం వ్యక్తంచేశారు. చరిత్రాత్మక ఎంవోయూ ద్వారా దేశంలోని మొట్టమొదటి ట్రాన్స్‌మీడియా ఎంటర్‌టైన్‌మెంట్ సిటీ అయిన క్రియేటర్ ల్యాండ్‌ను అమరావతిలో నెలకొల్పనున్నట్లు 'ఎక్స్'లో తెలిపారు. దీని ద్వారా 25 వేల ఉద్యోగాలను సృష్టించడంతోపాటు విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను గణనీయంగా ఆకర్షించడమే లక్ష్యమన్నారు. అమరావతిలో భారతదేశ సృజనాత్మక పరిశ్రమకు ఇది ఉత్తేజకరమైన పరిణామమని.. సినిమా, గేమింగ్, సంగీతం, వర్చువల్ ప్రొడక్షన్, ఇమ్మర్సివ్ స్టోరీ టెల్లింగ్, ఏఐ ఆధారిత కంటెంట్‌పై దృష్టి సారించి, స్థానిక ప్రతిభను వెలికితీసేందుకు క్రియేటర్ ల్యాండ్ దోహదపడుతుందన్నారు.

# పెద్దపల్లిలో నేతల మధ్య కోల్డ్ వార్

**కరీంనగర్ :** ఇద్దరూ మాజీ ఎమ్మెల్యేలే. అంతేకాదు?వారిద్దరు సొంతపార్టీ నేతలే. కానీ ఎన్నడూ కలవరు..మాట్లాడుకోరు. సొంతపార్టీలో ఉంటూ ఇద్దరూ కలిసి అధికార పార్టీపై పోరాడాల్సింది పోయి? ఆధిపత్యపోరు కోసం కయ్యానికి కాలుదువ్వుతు న్నారట. జిల్లా అధ్యక్షుడికి సహకరించకుండా? మాజీ ఎమ్మెల్యే దూరంగా ఉండడం ఇప్పుడు పెద్ద చర్చకే దారి తీస్తుంది. అయితే ఆ మాజీ ఎమ్మెల్యే వ్యహరిస్తున్న తీరు ఇప్పుడు ఆ జిల్లా రాజకీయాల్లోనే కాదు..పార్టీలోను చర్చనీయాంశంగా మారింది. మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కు మాజీ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి మధ్య పచ్చి గడ్డి వేస్తే భగ్గుమంటోంది. మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు, జిల్లా అధ్యక్షుడు చందర్ ఇద్దరూ సఖ్యతగా ఉన్నప్పటికి..మాజీ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాత్రం వీళ్లతో కలిసి రావడం లేదట. జిల్లా కేంద్రంలో నిర్వహించే కార్యక్రమాలకు సైతం అంటిముట్టనట్లుగా వ్యవహరిస్తున్నారట. తన నియోజకవర్గం లో మరొకరి పెత్తనాన్ని మనోహర్ రెడ్డి అస్సలు సహించడం లేదని టాక్. దీంతో జిల్లా కేంద్రంలో నిర్వహించాల్సిన కార్యక్రమాలను సైతం ఎవరి పరిధిలో వారు నిర్వహించుకుంటున్నారు. ఏదైనా కార్యక్రమాన్ని నిర్వహంచాల్సి వస్తే జిల్లా కేంద్రం పెద్దపల్లిలో కాకుండా రామగుండం, మంథనిలో నిర్వహిస్తున్నారట గలాబీ నేతలు. మనోహర్ రెడ్డి ఆదేశిస్తే తప్ప ఆయన అనుచరులు పార్టీ కార్యక్రమాలకు హాజరు కావడంలేదట. ఇలాంటి పరిస్థితుల్లో రామగుండం నుండి చందర్ తన శ్రేణులను తీసుకొస్తే..మనోహర్ రెడ్డి అనుచరులు రచ్చకు దిగుతున్నారట. దీంతో జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించే సమాశాలు కాస్తా రసాభాసగా మారుతున్నాయట. ఇటీవల ఎమ్మెల్సీ కవిత జిల్లాకు వచ్చిన సందర్భంలో ఇరువర్గాలు బాహాబాహికి దిగడంతో వర్గపోరు బహిర్గతంది. జిల్లా అధ్యక్షుడి హోదాలో కోరుకంటి చందర్ గోదావరి తల్లి కన్నీటి గోస పేరిట రామగుండం నుంచి కొండపోచమ్మసాగర్ వరకు పాదయాత్ర చేసి కేసీఆర్ ను కలిశారు. పాదయాత్రలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పాల్గొన్నప్పటికి..మనోహర్ రెడ్డి మాత్రం ఎక్కడా కన్పించక పోవడం చర్చనీయాంశమైంది. కనీసం పెద్దపల్లి మీదుగా సాగుతున్న పాదయాత్రకు సంఘీభావం తెలపలేదట.జిల్లా అధ్యక్షుడిగా ఉన్న చందర్ కు మనోహర్ రెడ్డి పూర్తి స్థాయిలో సహకరించడం లేదనేది ఆ పార్టీలో అంతా ఓపెన్ గానే చెప్పుకుంటున్నారు. అందుకే జిల్లా అధ్యక్షుడిగా ఉన్న కోరుకంటి చందర్..అధికార పార్టీపై నిరసన కార్యక్రమాలు నిర్వహించాలన్నా..పార్టీ బలోపేతం కోసం ఏమైనా నిర్ణయాలు తీసుకోవాలన్నా కాస్తా ఆలోచించాల్సిన పరిస్థితి ఏర్పడిందట. ఇలా జిల్లా అధ్యక్షుడిని ముందుకు నడవ నీయకుండా రకరకాల డిమాండ్లతో మనోహర్ రెడ్డి అడ్డు పడుతుండడంతో ఏం చేయాలో అర్థంకాక కోరుకంటి తల పట్టుకుంటున్నారట. అందుకే తన నియోజకవర్గం వరకే కోరుకంటి పరిమితం అవుతున్నారంటూ నేతలు చెప్తున్నారు.ఓ పక్క నేతలంతా ప్రజా సమస్యలపై ఉద్యమించాలని పార్టీ అధిష్టానం చెప్తుంటే. పెద్దపల్లిలో మాత్రం నేతల మధ్య సఖ్యత లోపించి పార్టీ కార్యక్రమాలు అంతంత మాత్రంగానే కొనసాగుతున్నాయి. అధికార పార్టీని ఢీకొని మరోసారి అధికారంలోకి రావాలంటే..కలిసి కట్టుగా నడవాల్సిన నాయకులు ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా ఉంటే ఎలా అంటూ పార్టీ నేతలు చర్చించుకుం టున్నారు. ఇలాగే ఉంటే రాబోయే రోజుల్లో కూడా మాజీల హోదాలోనే రాజకీయాలు సాగించాల్సి ఉంటుందంటూ సీనియర్లు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.పెద్దపల్లి జిల్లాలో ఇద్దరు నేతల మధ్య జరుగుతున్న ఇంటర్నల్ వార్ ను పార్టీ అధిష్టానం ఏ విధంగా చక్కదిద్దుతుందనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. రాబోయే కొద్ది రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు జరగబోతున్నాయి. ఇలాంటి సమయంలో ఇద్దరూ కలిసి ముందుకు నడిచి పార్టీని గెలిపించాల్సిన బాధ్యత ఇద్దరిపై ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. లోకల్ బాడీ ఎన్నికల్లో గులాబీ సత్తా ఏంటో చూపించాలని పార్టీ నేతలు కూడా కోరుతున్నారు. మరి రాబోయే రోజుల్లోనైనా ఇద్దరూ కలిసి ముందుకు నడుస్తారా లేక ఇలాగే అధిపత్యం కోసం పోట్లాడుకుంటారా అనేది చూడాలి.

## తెలంగాణలో పలు చోట్ల భూకంపం

-మొదటిపేజీ తరువాయి

ప్రకంపనలు ప్రజల్ని ఆందోళనకు గురి చేశాయి. భూమి కంపించడంతో ప్రజలు ప్రాణ భయంతో పరుగులు తీశారు. మరోవైపు, మేడిపల్లి మండలంలో భూ ప్రకంపనలతో పల్లె అర్జున్ అనే రైతు ఇల్లు కూలింది. ఇల్లు కూలే సమయంలో ఇంట్లో ఉన్న అర్జున్ కుటుంబ సభ్యులు భయాందోళనతో బయటకు పరుగులు తీశారు. దీంతో పెను ప్రమాదం నుంచి సురక్షితంగా బయటపడ్డారు.

## తెలంగాణలో ఐదురోజులు వానలు



-మొదటిపేజీ తరువాయి

కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ వడగళ్ల వానలు పడే అవకాశాలున్నాయని పేర్కొంది. ఉరుములు, మెరుపులు, గంటకు 40-50 కిలోమీటర్ల వేగంతో ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, వికారాబాద్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వానలు పడుతాయని తెలిపింది. ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్‌ని జారీ చేసింది. జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలో గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వచే అవకాశం ఉందని చెప్పింది. ఆయా జిల్లాలకు ఎల్లో హెచ్చరిక జారీ చేసింది.

మంగళవారం కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, ఈదురుగాలులతో కూడిన వానలు పడే అవకాశాలున్నాయని.. భూపాలపల్లి, ములుగు, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల్లో పిడుగుల వాన కురిసే అవకాశం ఉందని చెప్పింది. బుధవారం ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, జనగాం, సిద్దిపేట ఉరుములు, పిడుగులు, ఈదుగాలులతో వానలు పడుతాయని చెప్పింది. ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ని జారీ చేసింది. అలాగే, గురు, శుక్రవారాల్లోనూ ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్ జిల్లాలతో పాటు సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మల్కాజ్‌గిరి తదితర జిల్లాల్లో వానలు కురుస్తాయని వివరించింది.

## అమరావతే అవకాశాల రాజధానిగా నిలుస్తుంది..

-మొదటిపేజీ తరువాయి



భారతదేశం, శ్రీలంక ప్రభుత్వాలు పరస్పర సహకార స్ఫూర్తితో ఈ సమస్యలను పరిష్కరించడానికి నిర్మాణాత్మక చర్చలు చేయడం అత్యవసరమని భావిస్తున్నట్లు డిప్యూటీ సీఎం అన్నారు. ఇరువైపులా మత్స్యకారుల భద్రత, గౌరవాన్ని నిలబెట్టడానికి నిరంతర ప్రయత్నాలు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నానని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

అమరావతే అవకాశాల రాజధానిగా నిలుస్తుంది..

"కాగా రాజధాని అమరావతి ప్రపంచస్థాయి, సర్వశ్రేష్ఠ రాజధానిగా నిలుస్తుంది. కేవలం ఆర్కిటెక్చర్, కాంక్రీట్ జంగిల్‌లా కాకుండా... జవాబుదారీతనానికి, న్యాయానికి, ప్రజాస్వామ్యానికి ప్రతీకగా నిలుస్తుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు, ప్రధాని మోదీ కలిసి అమరావతిని ప్రపంచస్థాయి రాజధానిగా తీర్చిదిద్దుతారు. మన యువత ఉద్యోగాల కోసం బెంగళూరు, చెన్నై, హైదరాబాద్‌లాంటి నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా... అమరావతే అవకాశాల రాజధానిగా నిలుస్తుంది"... అని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఉద్ఘాటించారు. రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతుల త్యాగాలు, జగన్ హయాంలో వారు ఎదుర్కొన్న కష్టాలను ప్రస్తావిస్తూ ఉద్వేగంగా ప్రసంగించారు.

**నాడు చెప్పాం.. నేడు చేస్తున్నాం...**

అప్పట్లో దివి సీమ తుఫాను వచ్చి అందరి ఆశలు తుడిచిపెట్టినట్లు... గత ప్రభుత్వం రాష్ట్ర భవిష్యత్తు, అమరావతి భవిష్యత్తును తుడిచిపెట్టింది. అమరావతి అంటే పరదాలు, సెక్షన్ 30, సెక్షన్ 144 మాత్రమే గుర్తుకు వచ్చేలా చేసింది. రాజధాని కోసం 34వేల ఎకరాలు ఇచ్చిన 29వేల పైచిలుకు రైతులు గత ఐదేళ్లు నలిగిపోయారు. రోడ్ల మీదకు వచ్చారు. ముళ్ల కంచెల మధ్య కూర్చున్నారు. లాఠీ దెబ్బలు తిన్నారు. కేసులు ఎదుర్కొన్నారు. ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారు. ఇలాంటి సమయంలో... తమ కన్నీళ్లు తుడిచే వారు ఉన్నారా... మా కష్టాలు ప్రధాని మోదీకి తెలుస్తాయా అని నన్ను అప్పట్లో అడిగారు. మోదీకి తెలియకుండా ఏదీ ఉండదు... అమరావతే శాశ్వత రాజధానిగా ఉంటుందని ఆనాడే మాట ఇచ్చాం. గత ప్రభుత్వం ఈ త్యాగాన్ని అవమానించిందని పవన్ కల్యాణ్ అన్నారు.

## 'ఆ చావులకు మీరేం సమాధానం చెబుతారు?'

-మొదటిపేజీ తరువాయి

అమాయకులను కాల్చి చంపిన సంగతి గుర్తు లేదా?, మావోయిస్టుల సానుభూతి పరులు సాధించిందేంటి?, మావోయిస్టులు ఎవరున్నా తుపాకీ వీడి లొంగిపోవాల్సిందే.. జన జీవన స్రవంతిలో కలవాల్సిందే. పౌర హక్కుల సంఘం నేతలారా.. నక్సల్స్ నచ్చజెప్పండి' అని బండి సంజయ్ స్పష్టం చేశారు. ఇక తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది కులగణన కానేకాదన్నారు బండి సంజయ్. కేవలం సర్వే మాత్రమే జరిగిందన్నారు. ఇక్కడ బీసీలకు తీవ్రమైన అన్యాయం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం చేసింది కులగణన కానేకాదన్నారు. ప్రతి ఇంటికి కచ్చితంగా వెళ్లి నిర్వహించేది కులగణన అని అన్నారు. జనగణన మాదిరిగానే మోదీ ప్రభుత్వం కులగణన చేస్తుందన్నారు. బీసీలకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దుతామన్నారు బండి సంజయ్.

## చారాల విలేజ్ క్లినిక్‌ను సందర్శించిన
## వైద్యాధికారి పవన్ కుమార్

**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 05:**



చౌడేపల్లి మండలంలోని పంచాయతీ కేంద్రం చారాల ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌ను మండల వైద్యాధికారి పవన్‌కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా పలు రికార్డులను చూసి సంతృప్తిని వ్యక్తం చేశారు గర్భవతులకు బాలింతలకు మెరుగైన సేవలు అందించాలని కిందిస్థాయి సిబ్బందికి సూచించారు. ఎంఎల్‌హెచ్‌పిలు సమ్మెలో ఉన్నందున, విలేజ్ క్లినిక్ బాధ్యత ఏఎన్‌ఎంలు పూర్తిగా తీసుకోవాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో గర్భ వతులను ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సిఫార్సు చేయాలని తెలిపారు. ఎన్సీడీ సర్వే సరిత గతన పూర్తి చేయాలన్నారు. ప్రతి అంగన్వాడీలో జరుగు కిషోరీవికాసంకు పాల్గొని అవగాహన కల్పించాలన్నారు. ఈచారాల సిబ్బంది, కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఏ.పీ.ఎస్.ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలపై
## తహసిల్దార్‌కు వినతిపత్రం



**పీలేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 05:**

అన్నమయ్య జిల్లా పీలేరు ఏ.పీ.ఎస్. ఆర్టీసీ/ ఏ.పీ.పీ.టి.డి సంస్థలో పనిచేస్తు న్న ఉద్యోగులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను పరిష్కరించాలనే లక్ష్యంతో, అసోసియేషన్ రాష్ట్ర కమిటీ సూచనల మేరకు నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ నాయకులు సోమవారం పీలేరు తహసీల్దార్ మండల మేజిస్ట్రేట్‌కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా రీజనల్ కార్యదర్శి పి.ఎం.ఎస్. రాజు మాట్లాడుతూ, ఉద్యోగుల సమస్యలపై సంస్థ మరియు ప్రభుత్వాలు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ఆయన ముఖ్యంగా పేర్కొన్న అంశాలు: 01/2019 సర్క్యులర్‌ను అమలులో పెట్టాలి.టికెట్ తీసుకోవడం ప్రయాణికుల బాధ్యతగా చట్టాన్ని అమలు చేయాలి. అనారోగ్య సెలవులపై గత సంవత్సరం జారీ చేసిన సర్క్యులర్‌ను అమలు చేయాలి. డ్యూటీలో ఉన్న ఉద్యోగులకు బలవంతంగా సెలవులు వేయకూడదు. గ్యారేజి సిబ్బందికి అవసరమైన టూల్స్, స్పేర్ పార్ట్స్ సమ కూర్చాలి. మహిళా సిబ్బందికి ప్రత్యేక సెలవులు, విశ్రాంతి గదులు, ఆరోగ్య రక్షణ కల్పించాలి. రిటైర్డ్ సిబ్బందికి ఆరోగ్యశ్రీ, వృద్ధాప్య పెన్షన్ అమలు చేయాలి. ఔట్ సోర్సింగ్ సిబ్బంది, ఆన్కాల్ డ్రైవర్లకు కనీ స వేతనాలు కల్పించాలి.క్లరికల్ సిబ్బందికి కంప్యూటర్లు, ఫర్నీచర్ అందించి పని భారంతగ్గించాలి. టి.ఏ/డి.ఏలకు పాత విధానాన్ని పునరుద్ధరించాలి. కొత్త బస్సుల కొనుగోలు చేపట్టాలి, విద్యుత్ బస్సులు ప్రవేశపెట్టాలి. హాస్పిటల్ సదుపాయాన్ని పునరుద్ధరించాలి. చట్టబ ద్ధంగా పని గంటలు అమలు చేయాలి.మృత ఉద్యోగుల కుటుంబాలకు ఉపాధికల్పించాలి. తొలగించిన సర్వీసులను పునః ప్రారంభించాలి మెడికల్‌గా అన్ఫిట్ అయిన వారికి ప్రత్యా మ్నాయ ఉపాధి కల్పించాలి. తక్కువ విద్యార్హత ఉన్న డ్రైవర్లను బలవంతంగా టీం డ్యూటీకి పంపరాదు. పెండింగ్‌లో ఉన్న ఖాళీలను భర్తీ చేసి ప్రమోషన్లు ఇవ్వాలి.పెండింగ్‌లో ఉన్న సరండర్ లీవ్ డబ్బులను చెల్లించాలి.పాత పెన్షన్ పథకాన్ని 25 సంవత్సరాల సేవ చేసిన ఉద్యో గులకు అమలు చేయాలి. పీలేరు తిరుపతి రూట్‌కు ఓటీ లేదా ప్రత్యేక సర్వీసుగా మార్పు చేయాలి.డీఎం కార్యాలయంలో మరుగుదొడ్లను ఆధునీకరించాలి. ఈ కార్యక్రమంలో రీజనల్ అసిస్టెంట్ సెక్రటరీ టి. మధుసూదన్, ఆర్.బి.కె. నాయక్, పీలేరు డిపో అధ్యక్షులు సివి రమణ, డిపో సెక్రటరీ జి.ఆదినారాయణ, వైస్ ప్రెసిడెంట్ పి. మహేశ్వర, అసిస్టెంట్ కార్యదర్శులు ప్రతాప్, శ్రీరాములు, శివశంకర్, నాగరాజ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ సీనియర్ నేత నీలకంఠ నాయుడుకి
## అండగా నిలిచిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ.

**బాధితుడికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందించిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు...**
**ఎంపీ ప్రసాదరావుకు..కృతజ్ఞతలు తెలిపిన కుటుంబ సభ్యులు**



**చిత్తూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 05:**

గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న తెలుగు దేశం పార్టీ సీనియర్ నేత, మాజీ సర్పంచ్, మాజీ వైస్ ఎంపిపి, మాజీ ప్రింటింగ్ ప్రెస్ డైరెక్టర్ నీలకంఠ నాయుడుకి చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు అండగా నిలిచారు. గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న నీలకంఠ నాయుడుకి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 2,76,396 చెక్కును సోమవారం చిత్తూరు ఎంపీ కార్యాలయంలో చూడ చైర్పర్సన్ కటారి హేమలతతో కలిసి అందించి, ఆదుకున్నారు. తెలుగుదేశం పార్టీకి నీలకంఠ నాయుడు అందించిన సేవలు ఎనలేనివని గుర్తు చేసిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు..., ఆయనకు పార్టీ ఎప్పుడూ అండగా నిలుస్తుందని భరోసానిచ్చారు.ఈ సందర్భంగా నీలకంఠ నాయుడు కుమారుడు,చిత్తూరు నియోజకవర్గం రూరల్ యూనిట్ ఇన్చార్జ్ శోభన్ బాబు,కోడలు,చిత్తూరు నియోజకవర్గ టీడీపీ కార్యదర్శి బిందు,కుటుంబ సభ్యులు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావుకు కృతజ్ఞతలు తెలియజేశారు. దుశ్శాలువాతో సత్కరించారు.

## బి.యస్.ఎన్.ఎల్. అడ్వైజరీ కమిటీలో
## చిత్తూరు పార్లమెంటు తెలుగు తమ్ముళ్లకు స్థానం

**చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు సిఫారసును పరిగణలోకి తీసుకున్న కేంద్ర సమాచార, సాంకేతిక శాఖా మంత్రి**
**నామినేటెడ్ పోస్టుల భర్తీ ఉత్తర్వులను జారీ చేసిన కేంద్ర మంత్రి జ్యోతిరాధిత్య సింధియా**
**కృతజ్ఞతలు తెలిపిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు**



**చిత్తూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 05:**

తెలుగుదేశం పార్టీ బలోపేతానికి చిత్తశుద్ధితో పనిచేసిన చిత్తూరు పార్లమెంటుకు సంబంధించిన మాల, మాదిగ, యాదవ, కమ్మ, కాపు సామాజిక వర్గాలకు చెందిన తెలుగు తమ్ముళ్లకు బి.యస్.ఎన్.ఎల్. అడ్వైజరీ కమిటీలో కేంద్ర ప్రభుత్వంస్థానం కల్పించింది. టిడిపి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న డి.సునీత, యం.కోదండయ్య, కె.లోకనాథ రెడ్డి, కె.సాయి సమీర్ కుమార్, ప్రకాష్ సేవలను గుర్తించిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, వారిని టి.ఏ.సి అడ్వైజరీ కమిటీలో సభ్యులుగా నియమించాలని కోరుతూ, కేంద్ర సమాచార, సాంకేతిక శాఖా మంత్రికి లేఖరాశారు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, సిఫారసును పరిగణలోకి తీసుకున్న కేంద్ర ప్రభుత్వం,నామినేటెడ్ పోస్టుల భర్తీకి ఆమోద ముద్ర వేస్తూ.., ఉత్తర్వులు జారీచేసింది.తన విజ్ఞప్తిని మన్నించిన కేంద్ర సమాచార, సాంకేతిక శాఖా మంత్రి జ్యోతిరాధిత్య సింధియాకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు.

## సమ్మర్ క్రికెట్ టోర్నమెంట్ విజేతగా పెద్ద తయ్యూరు



**ఎస్ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 05:**

ఎస్ఆర్ పురం మండలంలో ఆదివారం నాడు జరిగిన సమ్మర్ క్రికెట్ టోర్నమెంట్ విజేతగా పెద్ద తయ్యూరు జట్టు విజేతగా నిలిచి 40 వేల రూపాయలు గెలుపు పొందడం జరిగింది. శ్రీరంగ రాజపురం మండలంలోని యు.ఎం.పురం గ్రామంలో నిర్వహించిన సమ్మర్ క్రికెట్ టోర్నమెంట్లో యు.ఎం. పురం క్రికెట్ జట్టు పై పెద్దతయ్యూరు జట్టు విజయం సాధించడం జరిగింది. గెలుపొందన జట్టుకు 40,000 రూపాయలు, రన్నర్ చెట్టుకు 20వేల రూపాయలు బహుమతితో పాటు మెడల్స్ కప్పును అందించడం జరిగింది. మెన్ అఫ్ ది సిరీస్ సురేష్, మ్యాన్ అఫ్ ది మ్యాచ్ అనిల్, బెస్ట్ బౌలర్ కోదండయ్య, బెస్ట్ బ్యాట్స్మెన్ నరేష్‌లకు అవార్డులు అందించారు. గెలుపొందిన పెద్ద తయ్యూరు జట్టుకు ఆ గ్రామంలో మంగళ హారతులతో బాణా సంచులతో గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ వరదమ్మ గెలుపొందిన క్రీడాకారులు సన్మానించి అభినందించారు. మానసిక మానసిక ఉల్లాసంతో పాటు యువతుల్లో దాగున్న ప్రతిబిను వెలికి తీయడానికి ఇలాంటి క్రికెట్ టోర్నమెంట్ దోహదపడతా యని అన్నారు. పంచాయతీ స్థాయిలో క్రీడ మైదానానికి కృషి చేస్తారని సర్పంచ్ వరదమ్మ క్రీడాకారులకు హామీ ఇచ్చారు. అనంతరం గ్రామస్తులు, యువకులు అందరూ కలిసి ఉత్సాహంగా చిందులేశారు.

## కార్మికుల ఊపిరి కార్ల్ మార్క్స్



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్,మే 05:**

శ్రీకాళహస్తి ప్రపంచ కార్మికుల ఊపిరి, కమ్యూనిస్టు పితామహుడు కార్ల్ మార్క్స్ అని సిపిఎం తిరుపతి జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అంగేరి పుల్లయ్య అన్నారు. స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో సోమవారం కార్ల్ మార్క్స్ 207వ జయంతిని నిర్వహించారు. మార్క్స్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. కార్మికవర్గాన్ని దోపిడీ నుంచి విముక్తి చేసేగొప్ప సిద్ధాంతాన్ని మార్క్స్ రూపొందించారని పుల్లయ్య తెలిపారు. పెట్టుబడిదారీ సమాజంలో నిరుద్యోగం, పేదరికం రోజురోజుకు తీవ్రమవుతున్నాయని చెప్పారు. ఒక మనిషిని ఇంకొక మనిషి దోపిడీ చేసే వ్యవస్థకు వ్యతిరేకంగా వర్గ పోరాటాన్ని కార్ల్ మార్క్స్ ఉదృతం చేశారని కొనియాడారు. సమాజంలో అందరికీ తిండి, ఇల్లు, బట్ట లాంటి కనీస సౌకర్యాలు అందుబాటులోకి రావాలని, దానికి అనుగుణంగా కార్మికవర్గం పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చా రన్నారని గుర్తు చేశారు. సమాజంలో ధనిక, పేదల మధ్య అంతరాలు తగ్గించేందుకు మార్క్సిజం కీలకంగా ఉపయోగపడుతుందని అన్నారు. నాయకులు గంధం మణి, పెనగడం గురవయ్య, కుమార్, రాపూరు సుబ్రమణ్యం, రాధమ్మ, ఈశ్వరయ్య, నాగ రాజు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రశేఖర్ పార్థివదేహానికి
## నివాళులర్పించిన మధుసూదన్ రెడ్డి



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 05:**

శ్రీకాళహస్తి పట్టణంలోని పీర్లచావడి వీధిలో కలపాటి చంద్రశేఖర్ అనారోగ్యంతో సోమవారం మృతి చెందాడు. ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియచేసారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి సభ్యులు సాధనమున్న రాయల్, నియోజవర్గం యువజన అధ్యక్షుడు శ్రీవారి సురేష్, మాజీ కౌన్సిలర్ ఉత్తరాది శరవణ కుమార్, కంట ఉదయ్ కుమార్, విజయ్ కుమార్ రెడ్డి, తదితరులు సంతాపం తెలిపారు.

## నాలుగు మాడవీధులలో
## డ్రైనేజీ స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేయండి

**దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు**



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 05:**

శ్రీకాళహస్తి నడిబొడ్డులో నాలుగు మాడవీధులలో లోపల బయట కాలవలు వారానికి ఒకసారి లేదంటే పది రోజులకి ఒకసారి తీయడం వల్ల పూర్తిగా చెత్త చెదారం నిండిపోయి కాలవలో ఉండే నీరు వీధిలోకి వస్తున్నాయి అని అంజూర తారక శ్రీనివాసులు తెలియజేశారు. ఈ విషయము మున్సిపాలిటీ శానిటేషన్ అధికారుల దృష్టికి ఉందా లేదా అని అర్థం కావడం లేదు ఇక్కడ పనిచేస్తున్న సిబ్బందితో ఈ రోజు మాట్లాడితే సిబ్బంది కొరత కారణంగా రోజు రాలేకపోతున్నాం కాలువలు తీయలేకపోతున్నామని తెలియజేశారు. నాలుగు మాడ వీధిలోనే డ్రైనేజీ తీయకపోత మురికివాడలో మారుమూర ప్రాంతాలలో ఏ విధంగా తీయగలతారు అని అంజూరు తారక శ్రీనివాసులు తెలియజేశారు. శ్రీకాళహస్తి మున్సిపాలిటీ కమిషనర్ గారు కేవలం ఆఫీసుకి పరిమితం కాకుండా వచ్చి నాలుగు మాడవీధులలో పరిశీలించి ట్రిమేజు ఏ విధంగా ఉంది చెత్త ఏ విధంగా పేరుకు పోతుంది అని పరిశీలించండి. శ్రీకాళహస్తి పట్టణ ప్రజలే కాకుండా సుధూరు ప్రాంతం నుంచి భక్తులు కూడా వస్తుంటారు. ఈ భక్తులు కూడా చెత్తాచెదారంతో కాలవలు పొంగిపోయి వీధిలో పోతూ ఉంటే దుర్గంధమైన వాసనతో ఉంటే మన శ్రీకాళహస్తి పట్టణానికి తీరని ఇబ్బందికరంగా వాతావరణం కాబట్టి కచ్చితంగా మీరు నాలుగు మాడవీధులలో లోపల బయట స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేసి కాలవలో ఉన్న సిల్ట్ నీ తొలగించండి చెత్త చెదారని తీపించండి అని అంజూరు తారక శ్రీనివాసులు తెలియజేశారు. అదేవిధంగా వారం రోజులు ముందే చూసాం ఇంటి పన్ను రూపంలో దాదాపు రెండు కోట్ల రూపాయలు దాటిందని తెలియజేశారు. ఇంత జనరల్ ఫండ్ ఉన్నప్పుడు సిబ్బంది సంఖ్య ఎందుకు పెంచకూడదని ప్రశ్నించారు. కార్మికుల సంఖ్య పెంచండి పెంచితే ఈ విధంగా చెత్త చెదారముతో కాలవలు నిండిపోయే పరిస్థితి రాదు అని తెలియజేశారు. వెంటనే దీనిపైన దృష్టి పెట్టాలని తెలియజేశారు. అన్ని ప్రాంతాల్లో కూడా వర్షాలు పడుతున్నాయి మన ప్రాంతంలో కూడా వాన పడిందంటే కాలవలు అన్ని పొంగిపోయి వీధిలోకి నీరు చేరుతుంది. మొట్టమొదట కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పెద్ద డ్రైనేజ్ అన్నింటి కూడా సిల్ట్‌నీ తొలగించారు. ఆ కారణంగా వల్ల వర్షాలు పడిన ఎటువంటి ఇబ్బంది లేకుండా జరిగింది అని తెలియజేశారు. ప్రస్తుతం నాలుగు మాడవీధులలో మున్సిపల్ కమిషనర్, శానిటేషన్ ఇన్స్పెక్టర్ మీరు అందరూ కలిసి వచ్చి పరిశీలించి కాలువలు ఏ విధంగా పొంగిపోయినాయో చెత్తాచెదారాన్ని స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేయాల్సింది విధంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున మేము కోరుకుంటు న్నాం. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఉత్తరాది శరవణ కుమార్,కంటా ఉదయ్ కుమార్, నియోజవర్గ యువత అధ్యక్షులు శ్రీవారి సురేష్, విజయ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేయడం ఒక బాధ్యతగా వహిద్దాం
## ఆర్డిఓ భాను ప్రకాష్ రెడ్డి




**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 05:**

శ్రీకాళహస్తి పట్టణంలో యువతరం సేవాసమితి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా ఆర్డీవో భాను ప్రకాష్‌రెడ్డి విచ్చేసి ప్రారంభించారు. ఈ రక్తదాన శిబిరంలో 58 మంది యువకుల విచ్చేసి రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారికి ఆర్డీవో చేతుల మీదుగా సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆదివారం భాను ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ యువతరం సేవా సమితి వారు గత పది సంవత్సరాలుగా వేసవికాలంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడం ఒక బాధ్యతగా భావించి ముందుకు రావాలని కోరారు. రక్తదానం చేయడం ఒకరి ప్రాణాన్ని నిలబెట్టడం అని ఆయన తెలియజేశారు. యువతరం సేవా సమితి సభ్యులు మాట్లాడుతూ వేసవికాలంలో రక్త కొరతతో ప్రాణాలు విడుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎండలు ఎక్కువగా ఉండడం చేత రక్తదాన శిబిరాలు తక్కువగా ఉండడం వలన ఈ కొరత ఏర్పడుతుం దన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని గత కొన్ని సంవత్సరాలుగా వేసవికాలంలోనే రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ వేసవిలో రక్తదానం చేయడానికి వచ్చిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది రాజేశ్వరరావు, విశ్రాంత ఉపాధ్యాయులు స్వర్ణమూర్తి, కల్పన యువతరం సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉచిత ఒడుగులు కార్యక్రమం



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 05:**

శ్రీకాళహస్తి హజరత్ మహాబూబ్ సుభాని రహానిషాన్ ముత్తవల్లి షేక్ మిర్జాన్ సాహెబ్ ఆధ్వర్యంలో ఆదివారం ఒడుగులు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఒడుగులు కార్యక్రమాన్ని డాక్టర్ అహమ్మద్ భాష వెంకటగిరి వాళ్లు వచ్చి పిల్లలకు ఒడుగులు చేశారు. ఈదులగుంట షాదీ మహాల్లో ముస్లిం పిల్లలకు ఒడుగులు చేసిన పిల్లలకు పండ్లు బ్రెడ్ మందులు సరఫరా చేశారు. ఈ కార్యక్రమం గత 26 సంవత్సరాలుగా నిర్వహిస్తున్నామని ముతవల్లి షేక్ మీర్జాన్ సాహెబ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్త్ యాంటీ కరప్షన్ ప్రెసిడెంట్ లాలూ ఇస్మాయిల్, సెక్రెటరీ ఆరిఫ్, ఎక్త్ యాంటీ కరప్షన్ మీడియా ప్రెసిడెంట్ యాసిన్, ఖాదర్ భాషా,ముజీప్ సాదిక్ కాలేషా, సలీం తదితరులు పాల్గొన్నారు.